## క్లుప్తంగా

### పరీక్షలకు సమయం ఇవ్వాలి

ప్రొద్దుటూరు : ఎస్‌ఐ మెయిన్స్ పరీక్షలకు మూడు నెలలు సమయం ఇవ్వాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈవెంట్స్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించకపోవడం, ఇప్పుడు హడావుడిగా ఈవెంట్స్ జరిపి అక్టోబర్ 14, 15 తేదీల్లో మెయిన్స్ నిర్వహించడమంటే నిరుద్యోగులను ఇబ్బంది పెట్టడమేనన్నారు.

### నేడు సమావేశం

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయ సభాభవనంలో శనివారం ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు, కౌన్సిలర్లు సభ్యులు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.

### ఈకేవైసీకి నేడే ఆఖరు

చాపాడు : ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసుకున్న రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి మ్యాగి తెలిపారు. మండలవ్యాప్తంగా అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలోని రైతులు శనివారంలోగా ఈకేవైసీ చేయించుకోవచ్చన్నారు.

**మైదుకూరులో..**

మైదుకూరు : రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి పి.లక్ష్మీప్రసన్న తెలిపారు. కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు రైతు భరోసా పథకం కోసం తమ పేర్లను నమోదు చేయించుకోవాలని తెలిపారు.

### రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో దళారీ వ్యవస్థకు చెక్

మైదుకూరు : రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుతో పంటల క్రయవిక్రయాల్లో దళారీ వ్యవస్థకు చెక్ పెట్టవచ్చని మండలంలోని వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. శుక్రవారం కేవీకేలో వనిపెంట అరటి, పసుపు ఉత్పత్తిదారుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్తలు ఫిరోజ్ హుస్సేన్, కాంతిశ్రీ, లావణ్య మాట్లాడుతూ రైతులు ఉత్పత్తిదారుల సంఘాల్లో సభ్యులుగా చేరాలని సూచించారు. పంటల సాగులో సహాయ సహకారాలు అందించడమేకాక, పంట ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే విషయంలోనూ సంఘాలు సహకరిస్తాయని వారు తెలిపారు. అంతకుముందు సమావేశంలో రైతులకు వ్యవసాయంలో అండదండలు అందించిన డీసీసీ సంస్థ వ్యవస్థాపకుడు ఎం.రాజశేఖర్‌రెడ్డి మృతికి సంతాపం తెలుపుతూ ఆయన చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. అనంతరం డీసీసీ బ్యాంకు ఏజీఎం వీరబ్రహ్మం మాట్లాడుతూ రైతులకు తమ బ్యాంకు ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు. డీసీసీ బ్యాంకు మేనేజర్లు వెంకటసుబ్బారెడ్డి, నరసయ్య, వనిపెంట పీఏసీఎస్ అధ్యక్షుడు టి.బాలనరసింహారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుమార్ రాజా, సీఎస్‌ఎఫ్ బాలయ్య, సురేష్, సీఈఓ యూనస్ పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుల నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లాలోని మండలాలకు పార్టీ అధ్యక్షులను నియమిస్తున్నట్లు కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

| అధ్యక్షుడిపేరు | మండలం |
|---|---|
| షేక్ సుభాన్‌బాషా | కడప (క్లస్టర్-1) |
| వి. లక్ష్మయ్య | కడప (క్లస్టర్-2) |
| తోట క్రిష్ణాంజనేయులు | కడప (క్లస్టర్-3) |
| మాసీమ బాబు | కడప (క్లస్టర్-4), |
| డి. మురళీ మోహన్‌రెడ్డి | ఖాజీపేట |
| చాపాటి రాజశేఖర్‌రెడ్డి | చాపాడు |
| జి.నరసింహారెడ్డి | మైదుకూరు రూరల్ |
| సి. మహబూబ్ బాషా | దువ్వూరు |
| కేపీ లింగన్న | మైదుకూరు మున్సిపాలిటీ |
| మేకల రత్నకుమార్ | బి. మఠం |
| కె.సుబ్రమణ్యం బాబు | ప్రొద్దుటూరు (క్లస్టర్-1, 2) |
| మార్తల ఓబుల్‌రెడ్డి | ప్రొద్దుటూరు |
| రాజ రామ్‌రెడ్డి | రాజుపాలెం |
| ఎం. చంద్రారెడ్డి | పెండ్లిమర్రి |
| జీఎస్ భాస్కర్‌రెడ్డి | చెన్నూరు |
| ఏ. రఘునాథరెడ్డి | వీఎన్ పల్లి |
| ఎస్. రామక్రిష్టారెడ్డి | కమలాపురం |
| బి. నిత్యానందరెడ్డి | కమలాపురం క్లస్టర్-1 |
| సీఎస్ గంగాధర్‌రెడ్డి | కమలాపురం నగర పంచాయతీ |
| జి. ప్రభాకర్‌రెడ్డి | సీకే దిన్నె |
| ఎ.వీరారెడ్డి | వల్లూరు |
| సగిలి సుదర్శన్ | కలసపాడు |
| ఎస్. విశ్వనాథరెడ్డి | కాశినాయన |
| సీఎం బాషా | పోరుమామిళ్ల |
| ఎస్. రామక్రిష్టారెడ్డి | బి. కోడూరు |
| పి. మల్లేశ్వర్‌రెడ్డి | బద్వేల్ |
| సుందర్ రామారెడ్డి | బద్వేల్ మున్సిపాలిటీ |
| మల్లికార్జునరెడ్డి | గోపవరం |
| ఎం. ప్రభాకర్‌రెడ్డి | అట్లూరు |
| కేవీ మహేశ్వర్‌రెడ్డి | మైలవరం |
| శ్రీనివాసరెడ్డి | ఎర్రగుంట్ల |
| మూలే హర్షవర్ధన్‌రెడ్డి | ఎర్రగుంట్ల నగర పంచాయతీ |
| వి. విజయ్‌భాస్కర్‌రెడ్డి | జమ్మలమడుగు |
| పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి | జమ్మలమడుగునగరపంచాయతీ |
| ఎస్. శ్రీధర్‌రెడ్డి | ముద్దనూరు |
| జగదీశ్వర్‌రెడ్డి | కొండాపురం |
| సి. క్రిష్టారెడ్డి | పెద్దముడియం |
| డి. గంగాధర్‌రెడ్డి | పులివెందుల క్లస్టర్-1 |
| హఫీజ్‌ఖాన్ | పులివెందుల క్లస్టర్-2 |
| ఏ. భాస్కర్‌రెడ్డి | పులివెందుల రూరల్ |
| బి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి | చక్రాయపేట |
| కె. చంద్ర ఓబుల్‌రెడ్డి | వేంపల్లి |
| ఎస్. సాంబశివారెడ్డి | వేముల |
| బి. రవీంద్రారెడ్డి | తొండూరు |
| డి. శ్రీకాంత్‌రెడ్డి | సింహాద్రిపురం |
| పి. వెంకటసుబ్బారెడ్డి | లింగాల |

# పేదల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి**

ప్రొద్దుటూరు : పేదల కోసమే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రకరకాల వ్యాధులతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక స్తోమత లేని కారణంగా వైద్య చికిత్సలు చేయించుకోలేకపోతున్నారన్నారు. అందుకోసమే ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి వైద్య పరీక్షలు చేసేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వైద్య పరీక్షలు అనంతరం ప్రతి వ్యక్తికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్డును ఇస్తారన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతకోట మునివంశీధర్ రెడ్డి, ఏఎస్ఎంలు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి :**

చాపాడు : మండలవ్యాప్తంగా ఈ నెల 30 నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. మండలంలోని ఎన్.ఓబాయపల్లె గ్రామ సచివాలయం వద్ద శనివారం నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్షపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఇప్పటికే ప్రజలకు వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేశామన్నారు. వీరందరికీ అవసరమైన చికిత్సలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యం అందించి మందులు పంపిణీ చేస్తామన్నారు. మెరుగైన చికిత్స కోసం కార్పొరేట్ ఆసుపత్రులలో సైతం చేర్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు, తహసీల్దారు సుభానీ, వైద్యాధికారులు రాజేష్, కావ్య మాధురి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

రాజుపాళెం : ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి రాఘవేంద్ర కుమార్ అన్నారు. రాజుపాళెంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ప్రతి సచివాలయం పరిధిలో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి గుర్తించిన వారికి అవసరమైతే మళ్లీ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తారన్నారు. అనంతరం తహసీల్దార్ ఇందిరారాణి, ఎంపీడీఓ వెంకటరెడ్డి, డాక్టర్లు మంజుల, నిఖిలతో కలసి అర్కటవేములలోని జెడ్పీ హైస్కూల్‌లో వైద్య శిబిరం నిర్వహించే ప్రాంతాన్ని రాఘవేంద్ర కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ షాకీర్ ఆలీఖాన్, ఆర్ఐ అశోక్, పంచాయతీ కార్యదర్శి సురేంద్ర, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఎమ్మెల్యే రాక**

మండలంలోని అర్కటవేముల గ్రామంలో శనివారం జరగబోవు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రానున్నట్లు మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రావాలని కోరారు.

**నేడు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు**

మైదుకూరు : మున్సిపాలిటీలో, మండలంలో శనివారం జగనన్న సురక్ష శిబిరాలను నిర్వహించనున్నారు. మున్సిపాలిటీని శెట్టివారిపల్లె, జోసెఫ్ పేట, వాసవి నగర్, మంగలి వీధి, విజయనగర కాలనీ సచివాలయాలకు సంబంధించి పట్టణంలోని బద్వేలు రోడ్డులో ఉన్న లిగోరి పాఠశాల ఆవరణలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వై.రంగస్వామి తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా సచివాలయాలకు కేటాయించిన సమయాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఆయా సచివాలయ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. మండలంలోని తవ్వపల్లెలో డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం వరకు నిర్వహించే ఈ శిబిరంలో ఎముకలు, కీళ్లు, స్త్రీల వ్యాధుల నిపుణులతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొంటారని పేర్కొన్నారు.

**నేడు ఇడమడకలో..**

దువ్వూరు : మండలంలోని ఇడమడక గ్రామ సచివాలయం వద్ద శనివారం ఉదయం 10 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రారంభించనున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి తెలిపారు. మండల అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరుకావాలని ఎంపీపీ కోరారు.

**నేడు పుల్లివీడులో..**

పోరుమామిళ్ల : పుల్లివీడు సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల ఆరోగ్య విద్యాధికారి సాధు వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేస్తారన్నారు. మండలంలో ఈనెల 30 నుంచి అక్టోబర్ 30 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అన్ని సచివాలయాల పరిధిలో జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**నేడు కొండ్రాజుపల్లెలో ..**

కాశినాయన : మండలంలోని కొండ్రాజుపల్లె గ్రామంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మైథిలి తెలిపారు. సచివాలయ పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ వైద్యశిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

**నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష**

అట్లూరు : మండల పరిధిలోని శనివారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుజాతమ్మ తెలిపారు. శనివారం కమలకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, వచ్చేనెల 3వ తేదీన ముత్తుకూరు ఎంపీపీ స్కూల్‌లో, 7వ తేదీన ఎస్ వెంకటాపురం మల్లినేనిపట్నం ఎంపీపీ స్కూల్‌లో, 11వ తేదీన కొండూరు యూపీ స్కూల్‌లో, 17వ తేదీన సోమేశ్వరపురం జెడ్పీహైస్కూలులో, 19వ తేదీన మాడపూరు యూపీ స్కూల్ కోనరాజుపల్లిలో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## రైతులకు పాడితో అధిక ఆదాయం

- పశువుల సంరక్షణ కోసం ప్రభుత్వం కృషి
- నియోకవర్గంలో పాల ఉత్పత్తి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు

ఖాజీపేట : వ్యవసాయంతోపాటు రైతులకు పాలతో అధిక లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి రైతులకు సూచించారు. ఖాజీపేట మండలం సన్నపల్లె గ్రామంలో పశుసంవర్ధక శాఖ వారి సహకారంతో ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల వారు ఉచిత మెగా పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గొర్రెలు, మేకలతోపాటు లేత దూడలకు నట్టల నివారణ మందులు, 162 పశువులకు గర్భకోశ పరీక్షలు, 81 పశువులకు సాధారణ పరీక్షలు, 9 పశువులకు శస్త్రచికిత్సలు చేశారు. ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మలూరు సుబ్బమ్మ, ఎంపీపీ అబూబకర్ సిద్దిక్, ప్రొఫెసర్లు వీరబ్రహ్మయ్య, రవి, వెంకటనాయుడు, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శారదమ్మ, ఏడీఏ వెంకటరమణయ్య, ఏటూరు పశువైద్యాధికారి మునెయ్య, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డితోపాటు పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



నట్టల నివారణ మందులను వేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

## బాల్య వివాహాలను నిర్మూలనే ధ్యేయం

మైదుకూరు : బాల్య వివాహాల నిర్మూలనపై మండల కమిటీ ఏర్పాటైంది. శుక్రవారం మైదుకూరు మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ అనురాధ అధ్యక్షతన బాల్య వివాహాల నిర్మూలన కమిటీని ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయంపై చర్చించారు. ఈ కమిటీ ప్రతి నెలా బాల్య వివాహాలు ఎంత వరకు తగ్గాయి, ఇంకా ఎలాంటి చర్యలు తీసుకుంటే మెరుగైన పరిస్థితులు ఏర్పడతాయనే అంశంపై సమీక్ష చేయాలని తీర్మానించారు. సమావేశంలో ఎంపీడీఓ ఏవీ రమణారెడ్డి, వ్యవసాయ ఏడీఏ కృష్ణమూర్తి, వైద్యాధికారులు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

**లక్ష్మిపేటలో ర్యాలీ**

చాపాడు : సమాజంలో బాల్య వివాహాలను నిర్మూలించాలని వీటి వలన కలిగే అనార్థాలపై మండలంలోని లక్ష్మిపేట గ్రామంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆడవారికి 18 ఏళ్లు, మగవారికి 21 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహం చేయాలన్నారు. ఇలా కాదని చిన్న వయస్సులో వివాహాలు చేయటం వలన అనేక రకాలైన ఇబ్బందులు తలెత్తుతాయని, వీటిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు భారతి, వరలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, మహిళా పోలీసు ప్రసన్న, ఏఎన్ఎం కీర్తి తదితరులు పాల్గొన్నారు.



చాపాడు : లక్ష్మిపేటలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

## విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

చాపాడు : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు దృష్టి లోపం సమస్యలు తగ్గాయని ఆప్తాలమిక్ అధికారి ఎంఎస్ తేజ పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో 233 మంది విద్యార్థినులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 48 మందికి మాత్రమే దృష్టి లోపం సమస్య ఉన్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఏఎన్ఎం ప్రవంతి, ఆశ కార్యకర్తలు, కస్తూర్బా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాదికి సన్మానం



ముడిమేల కొండారెడ్డిని సన్మానిస్తున్న మహిళా న్యాయవాదులు

ప్రొద్దుటూరు క్రైం : సీనియర్ న్యాయవాది ముడిమేల కొండారెడ్డిని బార్ అసోసియేషన్ సభ్యులు సన్మానం చేశారు. 75 ఏళ్ల ముడిమేల కొండారెడ్డి ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్‌లో న్యాయవాద వృత్తిలో 45 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. సుదీర్ఘ అనుభవం గడించిన ఆయనను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆబిద్‌హుస్సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. అంతేగాక కొండారెడ్డి ఫోటోను అసోసియేషన్ కార్యాలయంలోని ఫోటో గ్యాలరీలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు లక్ష్మీప్రసన్న, విజయలక్ష్మి, మేరీ సంతోష్‌కుమారి, జిలానిబాషా, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

పోరుమామిళ్ల : మండలంలో ఇటీవల కురిసిన వానల కారణంగా దోమలు పెరిగి అంటువ్యాధులకు కారణమవుతున్నాయని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జ్వరం, జలుబు, కీళ్లనొప్పులు, మలేరియా తదితర రోగాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదా ఫాగింగ్ చేయడంలో పంచాయతీ పాలకులు విఫలమయ్యారన్నారు.పట్టణంలో కుక్కలు పెరిగి ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయన్నారు. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు రవి, మస్తాన్, కేశవ, పీరయ్య, దిలీప్ పాల్గొన్నారు.

## కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ర్యాలీ

పోరుమామిళ్ల : ఆటో కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సర్కిల్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు భైరవప్రసాద్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి రక్షణకు బీమా సదుపాయకల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో పట్టణ, గ్రామీణ ప్రాంత పరిధిలో 500 ఆటోలు తిరుగుతున్నాయన్నారు. గతంలో రెండు సంవత్సరాలకు ఎఫ్‌సీ రెన్యూవల్ ఉండగా ఇప్పుడు సంవత్సరానికి కుదించడం అన్యాయమన్నారు. పట్టణంలో కూడళ్లలో ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆయిల్ ధరలు తగ్గించాలన్నారు.

**నూతన కమిటీ:**

ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో ఆటో యూనియన్ నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బొజ్జా చిన్నయ్య, జాలా గురయ్యలను ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా చిన్నప్ప, భాస్కర్, రమణ, రమేష్, ఉపాధ్యక్షులుగా కొండయ్య, పుష్పరాజ్, గురయ్య, విజయభాస్కర్, కళ్యాణ్, మల్లికార్జున తదితరులను ఎన్నుకున్నారు.





పోరుమామిళ్లలో ఆటో కార్మికుల ర్యాలీ

## దుప్పట్లు పంపిణీ


– ఎంవీఆర్‌కు ఘననివాళి

ప్రొద్దుటూరు : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవీ రమణారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. రాయలసీమ వ్యాయామ విద్య కళాశాల ప్రాంగణంలోని ఎంవీఆర్ విగ్రహానికి ఎంవీఆర్ పెద్ద కుమారుడు మల్లేల మురళీధర్‌రెడ్డి, కోడలు కళాశాల చైర్ పర్సన్ మల్లేల ఉమ పూలమాల వేసి నివాళులు అర్పించారు. చిన్న కుమారుడు మాజీ వైస్ ఎంపీపీ మల్లేల రాజారాంరెడ్డి భగత్ సింగ్ కాలనీకి చెందిన చిన్నకుళ్లాయిరాజ్ కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందించారు. పౌర్ణమి సందర్భంగా పుష్పగిరి క్షేత్రంలోని కాలభైరవస్వామి సన్నిధిలో ఎంవీఆర్ పేరు మీద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లం రవిశంకర్, మాజీ ఎంపీటీసీ సత్యం, సుంకు కిశోర్, మచ్చా మధు పాల్గొన్నారు. అలాగే అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఎంవీ రమణారెడ్డి వర్ధంతి సందర్భంగా దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుమ్మటమయ్య, ఆఫ్జల్, చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే ఎంవీఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కుటుంబ సభ్యులు

## ఆరోగ్యకర జీవన విధానంతో గుండె పదిలం



ఉచిత వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి

బద్వేలు అర్బన్ : ఆరోగ్యకర జీవన విధానంతో గుండె పదిలంగా ఉంచుకోవచ్చని ప్రముఖ కార్డియాలజిస్టు శ్రవణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. వరల్డ్ హార్ట్‌డే సందర్భంగా ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) బద్వేలుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో వైద్యులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షుగర్, రక్తపోటు, హైకొలెస్ట్రాల్, ఊబకాయం, ధూమపానం, మద్యపానం కారణంగా గుండెజబ్బులు వస్తాయని, వీటిని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే నిత్యం వ్యాయామం చేయడంతో పాటు ప్రతిరోజు 8 గంటలకు తక్కువ కాకుండా నిద్రపోవడం అలవాటు చేసుకోవాలన్నారు. సరైన ఆహార నియమాలు పాటించాలని కోరారు.

**ఆరోగ్యంపై దృష్టి సారించాలి :**

విశ్రాంత ఉద్యోగులు ఒత్తిడి, ఆలోచనలను పక్కన పెట్టి ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. ఐఎంఏ వైద్యశిబిరంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సీపీఆర్ గురించి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ బద్వేలుశాఖ అధ్యక్షులు డాక్టర్ మీనాక్షిరెడ్డి, కార్యదర్శి డాక్టర్ వాసుదేవరెడ్డి, కోశాధికారి డాక్టర్ దినేష్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపాలక్రిష్ణయ్య, డాక్టర్ కిరణ్, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ క్రాంతి, డాక్టర్ చక్రధర్‌రెడ్డి, డాక్టర్ సుమన్, డాక్టర్ హరిక్రిష్ణ, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, అసోసియేట్ అధ్యక్షులు జీ.పుల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకం కావాలి

**ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ**

బద్వేలు అర్బన్ : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జేసీఎస్ కన్వీనర్లు నిత్యం ప్రజలతో మమేకం కావాలి. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష, త్వరలో ప్రారంభించనున్న 'ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి' కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పిలుపునిచ్చారు. స్థానిక నెల్లూరు రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం బద్వేలు మున్సిపాలిటీ, రూరల్, గోపవరం, అట్లూరు మండలాల ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, జేసీఎస్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు, ప్రభుత్వం కలిసి నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పార్టీ నాయకులు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి అనారోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి వైద్యసేవలు అందించే ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. అంతేకాకుండా అక్టోబర్ 11 నుంచి ప్రారంభం కానున్న ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి కార్యక్రమం ద్వారా గృహసారథులు, పార్టీ ముఖ్యనేతలు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి గత ప్రభుత్వ హయాంలో పరిస్థితి, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పరిస్థితి, సంక్షేమ పథకాల గురించి వివరించాలని కోరారు. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి రామకృష్టారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారు శీనయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గోపాలస్వామి, సాయిక్రిష్ణ, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, ఆయా మండలాల కన్వీనర్లు యద్దారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, పుల్లయ్య, మల్లేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి

**జగనన్న ఆరోగ్య సురక్ష జయప్రదం చేద్దాం**

పోరుమామిళ్ల : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులు, నాయకులు సమన్వయంతో, సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి. కోడూరు మండలాల పార్టీ కన్వీనర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జేసీయస్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఈనెల 30 నుంచి వచ్చే నెల 30 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, 7 రకాల రోగాలను గుర్తించి, వైద్య సేవలందించడం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైఎస్‌చైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, పోరుమామిళ్ల, కలసపాడు జడ్పీటీసీలు ముత్యాల ప్రసాద్, అంకన గురివిరెడ్డి, వైఎస్ ఎంపీపీ-1 సియం బాష, వైఎస్ ఎంపీపీ-2 చెన్ను రాజశేఖర్, సచివాలయ కన్వీనర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్ష

గోపవరం : మండలంలోని బేతాయపల్లె సచివాలయం పరిధిలో శనివారం నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైద్య సిబ్బందితో శుక్రవారం సచివాలయంలో మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ సమీక్ష నిర్వహించారు. శనివారం నిర్వహించే వైద్యశిబిరం ప్రాంతాన్ని ఎంపీడీఓ చంద్రమౌళితో కలిసి పరిశీలించారు.

### పెన్నా బ్రిడ్జి పనుల పరిశీలన

ప్రొద్దుటూరు : స్థానిక రామేశ్వరం పెన్నానదిపై రూ.50 కోట్లతో నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ నయిముల్లా శుక్రవారం పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గడువులోగా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఈ మహేశ్వర్‌రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో ఈఈ నరసింహారెడ్డి, డీఈఈ లక్ష్మీనరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

### మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

ప్రొద్దుటూరు క్రైం : మద్యం సేవించి వాహనాలను నడపొద్దని ట్రాఫిక్ సీఐ యుగంధర్ తెలిపారు. పట్టణంలోని డ్రైవర్లకు శుక్రవారం సాయంత్రం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలను నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధిక శబ్దాలతో కూడిన సైలెన్సర్లను బిగించి బైకులు నడిపిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

### క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కలసపాడు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బద్వేలులో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో మండల కేంద్రమైన కలసపాడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత తెలిపారు. అండర్-14 విభాగంలో వాలీబాల్‌లో ఎ.పూజిత, ఎం.శృతి, పి.ఎం.శివయామిని, అండర్-17 విభాగంలో టెన్నికాయిట్‌లో ఎస్.సానియ, షటిల్‌లో డి.కరిష్మా, కె.సునీతలు ఉత్తమ ప్రతిభ చాటి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు.

### మాతాశిశు సంరక్షణకు కృషి

బద్వేలు అర్బన్ : మాతాశిశు సంరక్షణకు అంగన్వాడీ వర్కర్లు అంకితభావంతో కృషి చేయాలని ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సభా భవనంలో బద్వేలు మున్సిపాలిటీ, రూరల్ పరిధిలోని అంగన్వాడీ వర్కర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలతో కలిసి గృహసందర్శన ద్వారా గర్భిణుల్లో రక్తహీనత నివారించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బద్వేలు ప్రాజెక్టు సీడీపీఓ శ్రీదేవి, సూపర్‌వైజర్లు సుబ్బలక్ష్మి, సువర్ణ, అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ధ్రితి హాస్పిటల్ ప్రారంభం



హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : పట్టణంలోని జమ్మలమడుగు రోడ్డులో నిర్మించిన ధ్రితి హాస్పిటల్‌ను శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు ఆస్పత్రి నిర్వాహకులు కార్డియాలజిస్టు డాక్టర్ వెంకట చెంచయ్య పేర్ల, డాక్టర్ అనూష వల్లంకొండు, కుటుంబ సభ్యులతో కలసి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ప్రప్రథమంగా గుండె నొప్పి నిర్ధారణకు యాంజియోగ్రామ్, స్టెంట్ అమర్చడం తదితర సౌకర్యాలతో హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల వరదరాజులరెడ్డి, మల్లేల లింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### హుండీల ఆదాయం లెక్కింపు

రాజుపాళెం : వెల్లాలలో వెలసిన శ్రీ చెన్నకేశవ, సంజీవరాయ, భీమ లింగేశ్వరస్వాముల ఆలయాల్లోని హుండీల ఆదాయాన్ని శుక్రవారం అధికారులు లెక్కింపు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఈఓ నరసయ్య, పర్యవేక్షణాధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో భక్తులు హుండీల్లోని మొత్తాన్ని లెక్కించారు. ఆరు నెలలకు గాను రూ.13,12,354 వచ్చినట్లు ఈఓ తెలిపారు.